## అధ్యాయము 4

# పౌలు ప్రతివాదన మరియు ఆమోదించబడకపోవుట

కొరింథులోని సంఘములో విభజన జరుగుచున్నది. మానవ జ్ఞానముపై అధికవత్తిడి పెట్టుటవలన వర్గములు సృష్టింపబడు చున్నవి. పౌలు కొన్ని సంవత్సరముల క్రితము తాను బోధించిన సువార్తవైపు వారు తిరుగవలెనని తన చదువరులను గద్దించి హెచ్చరిస్తున్నాడు.

విభజనకు సంబంధించి ఆయన కష్టతరమైన పనిని ఎదుర్కొంటు న్నాడు, అయితే మరొక విషయము చర్చించవలసియున్నది. అందులో అతను వ్యక్తిగతముగా చేరియున్నాడు. కొందరు పౌలు అధికారమును వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి, - దేవునితో అతనికున్న సంబంధమును గూర్చి మరియు కొరింథీ సంఘముతో కొనసాగుతున్న తన అనుబంధమును గూర్చి పౌలు తనగురించి కొంత చెప్పుకొనవలసివచ్చినది.

ఈ సమస్యకొరకు, అపొస్తలుడు అనుసరించిన ఈ విధానము నేటి సంఘములకు స్పష్టముగా అన్వయింపబడుతుంది. సత్యమును వెదకువారు, అంశమును గూర్చి పక్షపాతము, దురభిమానము లేకుండ పరీక్షించు సామర్థ్యము కలిగి ఉన్నప్పుడు; సత్యాన్వేషకులకు ఇది మాదిరిగా సహాయపడుతుంది. అయితే, దేవుని గూర్చిన సత్యమును మరియు ఆయనతో వారి సంబంధమును వెదకునప్పుడు అలా వేరుపడుట, విభజనకు ఎడమిచ్చినట్లువుతుంది.

దేవుని సత్యమును అంగీకరించుట ఒకని జీవన విధానమును నిర్వచిస్తుంది. మానవునిగా ఉండుట అనగానేమి, ఒకడు ఇతరులను ఎలా ఆదరించవలెను, దేవునికి ఏమి కావలెను మరియు జీవము ఎక్కడికి వెళుతుంది లాంటి ప్రశ్నలను త్రవ్వుతున్నప్పుడు, పూర్తిగా వేరుపడిన వ్యక్తి వీటినిగూర్చి పట్టించుకొనడు. ఈ ప్రశ్నలలో వ్యక్తిగత సమర్పణ చేరి ఉంటుంది. ఆత్మీయ నాయకుని పక్షముగా అంశమునుండి విడిపోవుట, ప్రభావితుడౌటలో తప్పిపోవుటే కాక, అది దాదాపుగా క్షమింపబడని తప్పు అవుతుంది.

కొరింథీయులకు వ్రాయబడిన ఈ పత్రికలో, క్రీస్తును మహిమపరచు అన్ని విషయములలో, దేవునితో పాపులను సమాధానపరచు పనికి సంబంధించిన అన్ని విషయములలో పౌలు సమర్పణను మనము చూస్తాము. సంఘము అతనిని గూర్చి

వ్యక్తిగతముగా ఏమనుకొంటుందో అది వారి విధేయత మరియు క్రీస్తునందు వారి నిరీక్షణలో గట్టిగా పెనవేయబడి యున్నదని అపొస్తలునికి తెలుసు. ఇది చేయుటలో ఆయన అసౌకర్యముగా ఉన్నప్పటికి, అపొస్తలుడు తన విమర్శకులను సంబోధించి, తన పరిచర్యను సమర్థించుకొనవలసివచ్చినది.

## సేవకత్వమునకు విరుద్ధముగా ఉప్పొంగు తీర్పు (4:1-5)

**[1]ఈలాగు క్రీస్తు సేవకులమనియు, దేవుని మర్మముల విషయములో గృహనిర్వాహకులమనియు ప్రతి మనుష్యుడు మమ్మును భావింపవలెను. [2]మరియు గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైన వాడై యుండుట అవశ్యము. మీ చేతనైనను, ఏ మనుష్యుని చేతనైనను విమర్శింపబడుట నాకు మిక్కిలి అల్పమైన సంగతి; నన్ను నేనే విమర్శించుకొనను. [3]నాయందు నాకు ఏ దోషమును కానరాదు; అయినను ఇందువలన నీతిమంతుడనుగా ఎంచబడను, నన్ను విమర్శించువాడు ప్రభువే. [4]కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చువరకు, దేనినిగూర్చియు తీర్పు తీర్చకుడి. [5]ఆయన అంధకారమందలి రహస్యములను వెలుగులోనికి తెచ్చి హృదయములలోని ఆలోచనలను బయలుపరచునప్పుడు, ప్రతి వానికిని తగిన మెప్పు దేవునివలన కలుగును.**

**వచనము 1.** ఇంతకుముందు పౌలు తనను, అపొల్లోను "పరిచారకులు" అని పిలిచినాడు (3:5); అయితే ఈ సందర్భములో అతడు అతి సామాన్యమైన διάκονοι (*diakonoi*), అను గ్రీకుమాటను ఎన్నుకొనినాడు, ఈ మాట 4:1లో సేవకులకు వాడిన "servants" (ὑπηρέται, *hupēretai*) అను మాటకు కొంత వ్యత్యాసమైనది. తరువాత వాడిన గ్రీకుమాట ప్రభుత్వ అధికారియొక్క సహకారినో లేక శాస్త్రవేతనో సంబోధించుటకు కొన్నిసార్లు వాడబడినది. పౌలు మొదటి సువార్త ప్రయాణల ప్రారంభములో, మార్కను మారుపేరుగల యోహాను పౌలు, బర్నబాలకు "సహకారిగా" వారిని అనుసరించినాడు (ὑπηρέτης, *hupēretēs*;[1] అపొ. 13:5) అది అణకువగల స్థితిని చూచిస్తుంది. ఇక్కడ పౌలు ఆ మాట వాడిన విధానము, అతనికి మరియు అపొల్లోకు సహాయకులకన్న ఎక్కువైన స్థాయి అక్కరలేదనుకొన్నట్లు సుచిస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తు పనిలో వారిరువురు సహాయకులు.

అపొల్లో, పౌలు ఇద్దరు **పరిచారకులు**; వారి పనిని వారు తీవ్రముగా పరిగణించినారు. ప్రభువుయొక్క సహకారులుగా, వారు ఆయన **గృహనిర్వాహకులు** కూడ (οἰκονόμοι, *oikonomoi*), యజమాని ఆజ్ఞలను పాటించు ప్రతినిధులు. యేసు ఒక బాధ్యతను వారికి అప్పగించినాడు. క్రీస్తు పరిచర్యలో కొరింథులోని క్రైస్తవులకు పరిచర్య చేయుట వారికున్న పని భారం. వారు పరిచారకులు మరియు దేవుని మర్మముల విషయములో గృహనిర్వాహకులై యున్నారు. "మర్మములు" అనగా పౌలు ఉద్దేశమేమిటో, ఎఫెసీ. 3:4-7లో మరి పూర్తిగా నిర్వచించబడినది.

మీరు దానిని చదివినయెడల దానినిబట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన

జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్టుగా పూర్వకాలమందు మనుష్యులకు తెలియపరచబడలేదు. ఈ మర్మమేదనగా - అన్యజనులు, సువార్తవలన క్రీస్తుయేసునందు, యూదులతో సమానవారసులను, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారునై యున్నారను నదియే. దేవుడు కార్యకారియగు తన శక్తినిబట్టి నాకు అనుగ్రహించిన కృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని.

ఈ సందర్భములో గ్రీకు మత మర్మములను గూర్చి యేమియు చెప్పబడలేదు, కొరింథులాంటి పట్టణములో విగ్రహారాధ నేపథ్యమునుండి చదువరులున్నప్పటికి, వారి స్వదేశీ దేవతలైన Demeter మరియు దిగుమతి చేసుకొన్న దేవతలైన Isis లాంటి వారితో అనుబంధమున్నవారికి "మర్మములు" అను ఉద్దేశమునుగూర్చి బాగుగా తెలియును.

**వచనము 2.** కొరింథులో గాని మరెక్కడైనా గాని పౌలు పరిచర్యలో ఏ యే పనులు చేరియున్నప్పటికి, అతని మొదటి సమర్పణ వారిని విలువపెట్టి కొనిన ప్రభువుపై ఉన్నది. పౌలు తన పరిచర్యను వివరించలేదు; అయితే అతని మొదటి నిర్ణయము దానికి విశ్వాస పాత్రముగా ఉండుటయేనని వ్యక్తపరిచాడు . . . **దానికి నమ్మకమైన గృహనిర్వాహ కత్వము అవసరమైయున్నది.** గృహనిర్వాహకుడు నమ్మకమైనవాడై ఆస్తి అంతటిమీద నియమింపబడిన సేవకుడు. అతడు యజమానుడు కాడు, అయితే అతను యజమాని లేనప్పుడు అతని వ్యాపారమును నిర్వహించు బాధ్యతగలవాడై యున్నాడు.

పౌలు వ్రాయుటకు రెండు దశాబ్ధములకన్న ముందు, ఆత్మీయ సత్యములను బోధించుటలో గృహనిర్వాహకుని పాత్ర పోషించుట ఉపయోగకరమని యేసు కనుగొన్నారని పౌలు వ్రాసాడు. విశ్వాస పాత్రమైన స్థితిలో ఉంచబడినవాడై మోసము చేస్తు పట్టుబడిన గృహనిర్వాహకుని గూర్చిన కథను చెప్పుటద్వారా వస్తు సంపదకు వ్యక్తియొక్క సంబంధమునుగూర్చి ఆయన ఉదహరించి నాడు (లూకా 16:1-9). మరియొక సందర్భములో, "యజమానుడు తన ఇంటిమీద నియమించునట్టి నమ్మకమైన బుద్ధిగల గృహనిర్వాహకు డెవడు?" (లూకా 12:42) అని అడుగుట ద్వారా తీర్పు తీర్చుటనుగూర్చి ప్రభువు హెచ్చరించినాడు. అతనికప్పగింపబడిన గృహనిర్వాహకత్వపు లెక్కల చొప్పున పౌలు క్రీస్తుతో తన సంబంధమును అర్థము చేసికొనినాడు (గలతీ. 1:15, 16). అపొస్తలులు నిజముగా అసాధారణమైన సామర్థ్యముగల గృహనిర్వాహకులు. అయితే, విస్తృతార్థములో, గృహనిర్వా హకత్వము క్రైస్తవ జీవితములన్నిటికి సహాయకరమైన ఉద్దేశమైయున్నది. దేవునిచేత తనకివ్వబడిన గృహనిర్వాహత్వమునకు ప్రతివారు నమ్మ కముగా ఉండవలెనని పేతురు చెప్పినాడు (1 పేతురు 4:10).

**వచనము 3.** పౌలులోని లోపములను కనుగొని వాటిని సూచించుటలో మేము న్యాయముగానే ఉన్నామని కొందరు స్పష్టముగా నమ్మియున్నారు. అది

అసంభవ్యముగా, అతని బోధ యొక్క సారాంశ మును సవాలుచేస్తున్నట్లున్నది; వారి విమర్శ అతని విధాన మునకు ఎక్కువ సంబంధించి ఉన్నట్లున్నది. పౌలు వాక్చాతుర్యము గలవాడు కాదు, అతని రూపము మరియు అతని వాదము కొరగానివి అని వారు బోధిస్తున్నారు. కొందరు తమ గృహములలో మరియు ఇరుగుపొరుగున ఉన్న తమ అభిమాన జ్ఞానులతో పౌలును పోల్చుటకు ఎక్కువ తత్తరపడుచున్నారు.

పౌలు తన మౌఖిక విమర్శకులను అల్పవిషయములలో పనిగలిగి యున్న వారివలె చూచినాడు. వారి తీర్పులు **అల్పమైనవని** అతడు స్థిరముగా చెప్పినాడు. వారు పౌలును కొద్దిగానైనా కలతపెట్టలేదు. Ben Witherington III దానిని ఈ విధముగా వివరించినాడు.

> వారి అలంకార శాస్త్రజ్ఞులతో, వారి వాక్శక్తితో వారి శ్రోతలు దానిసే చేయుటవలన, పౌలును తీర్పు తీర్చుటకు వారి మనస్సులలో వారు హక్కు కలిగియున్నారు. తీర్పుకు సంబంధించిన సూచన; పౌలు పరిచర్య రూపములో అనగా అతని మాటలు అతని వ్యక్తిగత ప్రత్యక్షత రెండింటిలో, పౌలు న్యాయబద్ధమైన దేవుని ప్రతినిధియా, కాదా అను దానితో పెద్దగా సంబంధము కలిగిలేదు. క్లుప్తముగా, అతడు అలంకారముగా వింతైనవాడు.[2]

అతని పరిచర్యనుగూర్చి ఇతరులు ఏమి ఆలోచిస్తున్నారను దానినిగూర్చి పౌలు పట్టించుకొనుటలేదని అతని మాటలనుబట్టి ముగింపునకు వచ్చుట తప్పవుతుంది. ఏ పరిచారకుడైనా తన వ్యక్తిగత ప్రవర్తనకు జవాబుదారియైయుంటాడు, ఒక అపొస్తలుడుగా పౌలు విషయములో కూడ తప్పనిసరిగా అదే జరుగుతుంది. అతని విరోధులు ఉపయోగించిన, పౌలును ఇబ్బందిపెట్టిన తీర్పు తీర్చిన విధానము అదే. అతని బోధయొక్క శైలి మరియు విధానము వారి విమర్శకు కేంద్రమైనది. **మానవ న్యాయస్థానపు** రాజ్యములో అలాంటి వివరములు చాలా ప్రాముఖ్యమైనవి, అయితే, సువార్త ప్రకటించు విషయములో కాదు. నన్ను నేనే **విమర్శించుకొనను**. తీర్పు తీర్చుట ప్రభువునకు మాత్రమే సంబంధించిన విషయమనునది, పౌలు తెలుపు సందేశము.

**వచనము 4. నాయందు నాకు ఏ దోషమును కానరాదు**, అను మాటలలో అతని ధైర్యపు కొలత ప్రతిబింబించుచున్నది. చాలామంది తమ స్వంత బలహీనతలను పరిశీలించుకొనినట్లయితే, చాలా తక్కువ విమర్శలు చేస్తారు. పౌలు తప్పులేనివాడనని చెప్పుకొనుటలేదు. అదే సమయములో, అతని నైతికతను కాపాడుకొనుటలో అతడు సంకోచించుట లేదు. దేవుని యెదుట అతని విధికి సంబంధించి, సత్యమును తెలియజేయుటలో అతని విధానముతో, క్రైస్తవ శీలములో అతని మాదిరితో, పౌలు తన విరోధులను సిగ్గుపడకుండ ఎదుర్కొనగలడు. 4:16లో అతడు ఇలా వ్రాసినాడు, "గనుక మీరునన్ను పోలి నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (11:1 చూడండి). పౌలు పాపమును కొట్టివేయుట లేదు లేక దానిని తక్కువగా చూచుటలేదు. "నేను మానవమాత్రుడను" అని చెప్పుటద్వారా నీతి, నిజాయితీ లేని ప్రవర్తనను క్షమించుటకు అతడు తిరస్కరించినాడు. వారి యెదుట ఆయన మంచి మాదిరి చూపించినాడనుటను ఎవరు కాదనలేరు.

అతని అలంకారిక నైపుణ్యములకు సంబంధించి, పౌలు తనగురించి తాను చెప్పుకొను తీర్పులేవీ లేవు, అయితే అతడు దేవునికి విశ్వాసపాత్రుడుగా ఉండుటలో అతి కఠినుడు అనగా వజ్రములాంటివాడు. తన స్వంత జీవితమునకు తీవ్రమైన మార్గదర్శిగా అతడు దేవుని వాక్యమును తీసికొనినాడు. క్రైస్తవ ఉపదేశకులు ఒక విధానములో బోధించి మరొక విధానములో ప్రవర్తించినప్పుడు సంఘము శ్రమ పొందుతుంది. పౌలు ఇంకా హెచ్చరికగానే ఉన్నాడు. అతడు ప్రకటించే జీవితమునకు మరియు అతడు జీవించే జీవితమునకు మధ్య లోపములు లేవని అతడు ఎరిగినప్పటికి, అపొస్తలుడు లోపము లేనివాడనని చెప్పుకొనలేదు. దేవుని యెదుట మాత్రమే అతడు న్యాయవంతుడని చెప్పుకొంటాడు లేక తన్నుతాను నిందించుకొంటాడు: నన్ను **విమర్శించువాడు ప్రభువే**, అని అతడు చెప్పినాడు. ఏ విషయములోనైనా, పౌలు విమర్శకులు అతనిని తీర్పు తీర్చుటలో అసమర్థ సిద్ధబాటు కలిగియున్నారు.

**వచనము 5. కాబట్టి సమయము రాకమునుపు, అనగా ప్రభువు వచ్చువరకు, దేనినిగూర్చియు తీర్పు తీర్చకుడి**, అని పౌలు కొరింథులోని క్రైస్తవులకు సలహా ఇచ్చినప్పుడు, ఆయన వివిధ రకముల తీర్పులనుగూర్చి సంబోధిస్తున్నాడు. వారికి హక్కులు, అర్హతలు లేని విషయములకు సంబంధించి న్యాయాధిపతి విశేషాధికారము కలిగి ఉంటాడని సంఘములోని కొంతమంది సభ్యులు అనుకొంటారు. ఇతరుల ఉద్దేశములను, హృదయాలోచనలను, తీర్పు తీర్చవలెనని అనుకొన కూడదని, యేసు తన అనుచరులను హెచ్చరించినాడు (మత్తయి 7:1-5; యాకోబు 4:11 చూడండి). అయినప్పటికి, ప్రధానదూత బూరశబ్దము చేయువరకు అన్ని తీర్పులను నిలిపి ఉంచాలని అపొస్తలుడు చెప్పుటలేదు. ఆయన తన కొరింథీ పత్రికను ముగించకముందు, తన తండ్రి భార్యతో జీవిస్తున్న ఒక సంఘసభ్యునికి తీర్పు తీర్చమని వారిని వేడుకొనినాడు (5:1-5), వారి మధ్యరేగు వివాదములను తీర్పు తీర్చమని చెప్పినాడు (6:5) మరియు నీతిబాహ్య ప్రవర్తనను గుర్తించి తిరస్కరించమని అతడు చెప్పినాడు (6:15 చూడండి).

ప్రభువు వచ్చునప్పుడు, భూసంబంధమైన కాలము ముగిసిపోతుంది అప్పుడు క్రీస్తు **అంధకార క్రియలను వెలుగులోనికి తీసికొనివస్తాడు. మానవ హృదయాలోచనలను బహిర్గతము చేయు** అర్హత క్రీస్తు మాత్రమే కలిగియున్నాడు. క్రీస్తు ప్రత్యక్షత మగుట అనగా యుగాంతమని మరియు విమోచింపబడినవారి నిత్యజీవమునకు ప్రారంభమని పౌలు వాదించలేదు; అతడు దానిని ప్రత్యక్ష నిదర్శనముగా తీసికొనినాడు. పరిశుద్ధులు ఎత్తబడుటనుగూర్చి, భూమిమీద క్రీస్తు వెయ్యేళ్ళ పరిపాలననుగూర్చి, ఆర్మగెద్దోను యుద్ధమును గూర్చి, ఇశ్రాయేలులో యూదులను పునరుద్ధరించుటను గూర్చి, లేక యెరూషలేములో తిరిగి నిర్మింపబడిన దేవాలయములో యాజకులు బలులర్పించుట ద్వారా సేవచేయుటను గూర్చి మర్మములు, రహస్యములను గూర్చి ఆయన ఏమీ చెప్పలేదు. ఈ బోధలు లేఖనములలో లేవు. క్రొత్తనిబంధనలోని యుగాంతశాస్త్రము[3] రెండు ముగింపులను సూచిస్తుంది. (1) కాలాంతపు సంఘటనలు దేవుడు సార్వభౌమాధికారియని మనకు తెలియజేస్తున్నాయి. ఆయన ఎన్నుకొనిన వారి

ముగింపు దగ్గరకు ప్రపంచమును నడిపిస్తున్నాడు. (2) మానవ కాలము ముగింపునకు వస్తుందన్న ఎరుక మనము భక్తిగా జీవించుట ఆవశ్యకమని గుర్తుచేస్తుంది. “మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను” (2 పేతురు 3:11, 12) అని ఆలోచించమని పేతురు క్రైస్తవులను హెచ్చరించినాడు.

## పౌలు vs. కుట్రచేయు కొరింథీయులు (4:6-13)

కొరింథీలో సంఘమును భయపెడుతున్న అనైక్యత ఒక బోధకునికి కంటె వేరొక బోధకుడు మెరుగని ఎంచుటపై ఆధారపడి ఉన్నది. మూర్ఖపు పట్టుదలగల పోటీనిబట్టి విశ్వాసులు వివాదములలో ఉన్నారు. అతని మరియు అపొల్లో పనుల మధ్య సంబంధమును వివరించుటలో, పౌలు రోగమునకు కాక రోగలక్షణములకు వైద్యము చేస్తున్నాడు. వారి అనైక్యత వారు క్రీస్తు ఆత్మను స్వీకరించలేదనుటకు నిదర్శనముగా ఉన్నది. సిలువయొక్క త్యాగము వారికి అందకుండ పోయినది. సంఘము వారికి దయాపూర్వక ప్రేమకు బదులు, పోటీ ప్రభలతకు వాహనమైనది. పౌలు వారిముందు క్రీస్తును మాదిరిగా ఉంచినాడు, అయితే వారు వారి లోక నడవడిలోనే ఉండిపోయినారు.

పౌలు తన చదువరలను కొంత వ్యంగ్యంగా గద్దిస్తున్నాడు. తమను తాము సేవించుకొను కొరింథీలోని కలహ ప్రియులకు అపొస్తలులలోని అ అపొస్తలుని అవసరమైన సమర్పణకు మధ్యవున్న వ్యత్యాసమును చూపి గద్దించాడు. అపొస్తలుని మాటలద్వారా మాత్రమే కాక, యేసు అతనిలో కలిగించిన ప్రోత్సాహము మరియు ఆత్మ-సమర్పణ ద్వారాకూడ సహోదరులకు క్రీస్తు తెలుసు. అపొస్తలత్వపు పదవి అతనికేమి కలుగజేసినదో దానిని గూర్చి పౌలు సంకోచించకుండ వ్రాసినాడు. ఒక అపొస్తలుడుగా, అతడు వాక్చాతుర్య నైపుణ్యముల విలువలను చర్చించుటలో సుఖానుభవమును పొందలేదు. బలహీనత, ఆకలిదప్పికలు, చలి మరియు మొరటు ప్రవర్తనతో బాధింపబడుట ఆయనకు మిగిలియున్నాయి. ఉప్పొంగు వివాదములను మరియు ఉపదేశకులను బుద్ధిహీనముగా పోల్చుకొనుటను సంఘము అధిగమించి ముందుకు వళ్లవలెను. వారి మధ్య ఉంచబడిన క్రీస్తు గురించిన బలమైన రుజువుల యొద్దకు వారు వళ్లవలెను.

### అందరు సమానులే (4:6, 7)

**6సహోదరులారా, మీరు మమ్మునుచూచి, లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొకని మీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీనిమిత్తమై నా మీదను అపొల్లోమీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను. 7ఎందుకనగా నీకు ఆధిక్యము కలుగ జేయువాడెవడు? నీకు కలిగినవాటిలో పరునివలన నీవు పొందనిది ఏది? పొందియుండియు పొందనట్లు నీవు అతిశయింపనేల?**

**వచనము 6.** తనకు అపొల్లోకు **సాదృశ్యరూపముగా** పౌలు అన్వయించిన **ఈ సంగతులు** 3:6-11లో వ్యవసాయదారులు, శిల్పకారుల సాదృశ్యమువలె ఉన్నది. అయితే, 1:10లో ప్రారంభమైన చర్చను వీటిలో చేర్చబడియున్నదని సాదృశ్యరూపములు సూచిస్తున్నవి. శిల్పకారుడు, వ్యవసాయదారుని నుండి తీసికొనబడిన అలంకారము, ఇద్దరు ఉపదేశకు లకు ఒకరి మధ్య ఒకరికి మరియు గ్రహీతలకు మధ్య ఉన్న సంబంధ మును ఉదహరిస్తుంది (3:4-11). కొరింథులో అనేకుల మధ్య నెలకొన్న పోటీ తత్వమునుబట్టి వారి ఉపదేశకుల యొక్క సేవాతత్పరత మధ్య వ్యత్యాసమును గుర్తించుట అపొస్తలుని యొక్క ఉద్దేశము.

"అలంకారముగా అన్వయించబడిన"వాక్యభాగము μετασχηματίζω (*metaschēmatizō*) అను గ్రీకు మాటనుండి తర్జుమాచేయబడినది. Frederick William Danker పౌలుకిలా అర్థము చెప్పినాడు: "అపొల్లో గురించి, నా గురించి వ్యాఖ్యానరూపములో నా బోధను నేను ఇచ్చియున్నాను."[4] పౌలు అలంకార అన్వయింపులో సూచించినది ఏమనగా, వారి ఉపదేశకులు వారికిచ్చిన దానిని వారు గ్రహించవలెనని చదువరులకు విన్నవించుకొనుటయై యున్నది. సంఘములోని విభజనకు పౌలు, అపొల్లోల పేర్లను వారి చుట్టు వాడుట అన్యాయమైవున్నది.

పౌలు, అపొల్లోలు, పౌలు అలంకారములో ఉన్నవారు; అతడు కేపా (పేతురు)ను సంబోధించలేదు. 1 నుండి 4 అధ్యాయముల క్రమములో, అపొల్లో పేరు ఆరుసార్లు వచ్చియుండగా (1:12; 3:4, 5, 6, 22; 4:6); కేపా రెండుసార్లు మాత్రమే కనిపిస్తాడు (1:12; 3:22). పౌలు "అలంకార రూపముగా తనకొరకు అపొల్లోకొరకు" అన్వయించినది వారి పేర్లు కనిపించిన సంఖ్యలకంటె ప్రాముఖ్యమైనది, ప్రతిది అపొల్లోకు సంబంధించి నదే గాని కేపాకు సంబంధించినది కాదు. ఉదహరించు ఉద్దేశము కొరకే పౌలు కేపాను పరిచయము చేసినాడని స్పష్టముగా కనిపిస్తుంది. పార్టీలుకట్టి పౌలును అపొల్లోను వీరులుగా చెప్పుకొనినవారు కేపా, క్రీస్తుచుట్టు అదనపు పార్టీలను కట్టుతున్నారు. అలాంటి విభజనలు క్షమింపరానివి. పౌలు "కేపాను" ఉదహరించి చెప్పుట, పేతురు కొరింథులో ఉన్నట్లు ఏ ఆధారమును ఇచ్చుటలేదు.

ఆరవ వచనము యొక్క తరువాతి భాగము రహస్యమైనది. అక్షరార్థమైన గ్రీకు తర్జుమా క్రింది విధముగా ఉన్నది: "వ్రాయబడిన దానికంటె ఎక్కువగా మావలన నేర్చుకొనక" వాక్యభాగము యొక్క అర్థము ఇదియని వారు పట్టుకొనునట్లు, తర్జుమాదారులు "అతిక్రమించకూడదు" అను మాటలను జత చేసినారు. వాక్యము ముందున్న τό (*to*, "the") ఉపపదము, **వ్రాసియున్న దానిని అతిక్రమింపకూడదని** (τὸ Μὴ ὑπὲρ ἃ γέγραπται, *to Mē huper ha gegraptai*) సంఘములో కొందరు దానిని ఒక నినాదములా వాడుతున్నట్లు సూచిస్తుంది. కఠినమైన నిర్ణయములు తీసికొనవలసి వచ్చినప్పుడు సంఘము ఈ సూత్రమును అనుసరించవలెనని పౌలు దానిని ఒక మార్గదర్శక సూత్రంగా త్రిప్పి ఉండవచ్చును. NRSV తర్జుమాలో "వ్రాసియున్న సంగతులకు అవతల కాకుండ" అని చెప్పబడినదాని అర్థము "మాద్వారా తెలిసికొనునట్లు . . ." అని ఉన్నది.

"వ్రాసియున్న సంగతులు" అని పౌలు సూచిస్తున్నప్పుడు దేనిగురించి పౌలు

మాటలాడుతున్నాడు? పాతనిబంధన అని అతని ఉద్దేశమా? వారికొరకు ఆయనేమైనా క్లుప్త ఆజ్ఞలుగల ఒక ప్రతిని వ్రాసియున్నాడా? అపొస్తలులు, యేసు నోటనుండి చెప్పబడిన మాటల జాబితానేమైనా వారికొరకు విడిచిపెట్టినారా? నేటి చదువరులు, కచ్చితమైన నిశ్చయత్వముతో ఈ ప్రశ్నలకు ఎప్పటికి జవాబు చెప్పలేరు, అయితే, "వ్రాసియున్న సంగతులు" అనగా ఉపదేశకులు, క్రీస్తుయొక్క పరిచారకులు, గృహనిర్వాహకులుగా ఉండవలెనని రూఢిగా చెబుతున్నట్లు స్పష్టమగుచున్నది. అలంకార శాస్త్ర లేక తత్వశాస్త్ర సంబంధమైన జ్ఞానము యొక్క అధికారము లేక మాదిరి కొరకు వారు స్వతంత్ర అవకాశములు కలిగిలేరు, మరియు వారు విభజనపై వారి దృష్టిని కేంద్రీకరించకూడదు.

"వ్రాసియున్న సంగతులు" అను వాక్యభాగమును గూర్చి పౌలు మనస్సులో ఏమున్నదో దానిగూర్చిన మంచి జాడను సందర్భము అందిస్తుంది. 3:19, 20లో "వ్రాయబడియున్నది . . ." అని చెప్పుటద్వారా, అతడు రెండు లేఖనములను ఉదహరించుట ప్రారంభించినాడు (యోబు 5:13; కీర్తనలు 94:11). ఈ రెండు వాక్యభాగములు, మానవ ఊహలను మించి దేవుని జ్ఞానమును ప్రశంసించుచున్నవి. కొరింథీయులు, **ఒకరి పక్షమున ఒకరు గర్విష్టులగుటనుబట్టి** వ్రాయబడినవాటిని మించిపో యినారు. అపొస్తలులు, దేవుని ద్వారా తెలియజేయబడిన జ్ఞానమును అంటిపెట్టుకొని యుండవలెనని అపొస్తలుడు వారిని బతిమాలుతున్నాడు. ఆ జ్ఞానము పాతనిబంధన లేఖనములయందు మరియు ప్రభావితులైన ఉపదేశకులద్వారా క్రీస్తు వారికి అందించిన బయలుపాటులో కనుగొన బడినది. ఈ బోధలను అతిక్రమించిపోవుట అపాయకరమైన సంగతి.

**వచనము 7.** పౌలు, అపొల్లో మరియు ఇతర బోధకులకు మధ్య భేదము కలుగజేయుటనుబట్టి కొరింథీయుల తప్పును ఎత్తిచూపుటే కాక, వారు న్యాయాధిపతుల పాత్రను ఆక్రమించినందుకు కూడ పౌలు వారిని తప్పుపట్టినాడు. 4:7లో పౌలు ఇలా అడిగినాడు, "ఎవరు?," "ఏమిటి?," "ఎందుకు?" **నీకు ఆధిక్యము కలుగజేయువాడెవడు?** అను మొదటి ప్రశ్న కష్టమైనది. ఒకరినొకరు తీర్పు తీర్చుకొనుటను గూర్చి పౌలు మాటలాడుచున్నాడా? "నీకు ఆధిక్యము కలదని తీర్పు తీర్చు ధైర్యము కలవాడు మీలో ఎవడైనా ఉన్నాడా" అని ప్రశ్నించుట నేరారోపణ చేసినట్లున్నదా? "ఇతరులనుండి మిమ్మును ప్రత్యేక పరచువారెవరు?" (NIV) లేక "నీకు ఆ ప్రత్యేకతను ఇచ్చినవారెవరు?" (NAB) అను క్రమములో ఆజ్ఞలు ఇచ్చినట్లు, అనేక తర్జుమాలు దానిని ఆ విధముగానే తీసికొనినవి. అక్కడ "నీవు" (σε, *se*) అను నామవాచకము ఏక వచనములో ఉండగా, బహువచన సర్వనామమును ఎదురుచూచుట అలాంటి తర్జుమాలతో వచ్చిన ప్రధాన సమస్య.

మరొక ప్రక్క, "మీలో ప్రత్యేకతను కలుగజేయువారెవరు?" అను ప్రశ్నను మరి అనుకూలముగా అర్థము చేసికొనవచ్చును. అర్థము చేసికొనగల జవాబు, "ఎవరు లేరు! తీర్పు తీర్చునట్లుగా ఎవరు ఆధిక్యము గలవారు లేరు." దాని అర్థము అదయినట్లయితే, ప్రశ్నను పరిచయము చేయుటకు వ్యతిరేక జవాబును సూచించుచు, μή (*mē*, "not" or "lest") ఒకడు బహువచన సర్వనామమును ఎదురుచూడవచ్చును. కొరింథీ

సంఘముతో పౌలుకు ఉన్న సమస్య తన అపొస్తలత్వపు అధికారమును తిరస్కరించుటపై ఉన్నదని Gordon D. Fee అనుకొనినాడు. దాని ప్రకారము ప్రశ్న, "ఇతరుల సేవకునికి తీర్పు తీర్చు స్థితిలో నిన్ను నీవు ఉంచుకొనుటకు నీవెవరవు?" అని ఉండవలెనని Fee వాదించినాడు.[5] మిగతా ప్రశ్నలు ఈ తర్జుమాకు సహకారము పొందునట్లున్నాయి, అయితే Fee సమస్యగా ఉన్న ఏకవచన సర్వనామ మును పరిష్కరించలేదు. పత్రికలో పేరు చెప్పబడని కొరింథు సంఘములోని ఒక వ్యక్తి విభజనలకు నాయకుడైయున్నాడు. "నీవు" అను ఏకవచన సర్వనామము దానిని వివరించి ఉండవచ్చును.

ప్రశ్న స్వభావము ఏమైనప్పటికి, ఎదురుచూచు స్పందన అదే విధముగా ఉన్నది: దేవుని యెదుట మానవులందరు సమానమే. అందరు దేవుని సమృద్ధినుండి పొందుతారు. పౌలు, అపొల్లో మరియు ఒకపేళ ఇతరుల బోధలతో ఈ సంఘము ఆశీర్వదింపబడి యున్నది. న్యాయాధి పతి స్థానమును ఆక్రమించు హక్కు ఎవరికి లేదు. పక్షము వహించు తీరు మరియు ఇతర విషయములలో ప్రాముఖ్యతకొరకు ఇతరులతో పోటీ పడుటను అభ్యసించుట, నమ్మదగని కృతఘ్నతను ప్రదర్శిస్తుంది.

## ప్రధానత్వము లక్ష్యము కాదు (4:8-13)

**8ఇదివరకే మీరేమియు కొదువలేక తృప్తులైతిరి, ఇదివరకే ఐశ్వర్యవంతులైతిరి, మమ్మును విడిచిపెట్టి మీరు రాజులైతిరి; అవును, మేమును మీతోకూడ రాజులమగునట్లు మీరు రాజులగుట నాకు సంతోషమే గదా? 9మరణదండన విధింపబడిన వారమైనట్టు దేవుడు అపొస్తలులమైన మమ్మును అందరికంటె కడపట ఉంచియున్నాడని నాకు తోచుచున్నది. మేము లోకమునకును దేవదూతలకును మనుష్యులకును వేడుకగా నున్నాము. 10మేము క్రీస్తు నిమిత్తము వెఱ్ఱివారము, మీరు క్రీస్తునందు బుద్ధిమంతులు; మేము బలహీనులము, మీరు బలవంతులు; మీరు ఘనులు, మేము ఘనహీనులము. 11ఈ గడియవరకు ఆకలి దప్పులు గలవారము, దిగంబరులము; పిడిగుద్దులు తినుచున్నాము; నిలువరమైన నివాసములేక యున్నాము; స్వహస్తములతో పనిచేసి కష్టపడుచున్నాము. 12నిందింపబడియు దీవించుచున్నాము; హింసింపబడియు ఓర్చు కొనుచున్నాము; 13దూషింపబడియు బతిమాలుకొను చున్నాము. లోకమునకు మురికిగాను అందరికి పెంటగాను ఇప్పటివరకు ఎంచబడియున్నాము.**

**వచనము 8.** పౌలు మాటలను "పరిహాసము" అని పిలుచుట మృదువైన విషయము. **ఇదివరకే మీరేమియు కొదువలేక తృప్తులైతిరి, ఇదివరకే ఐశ్వర్యవంతులైతిరి.** అయితే "వ్యంగ్యము" అనేది మంచిపేరై ఉంటుంది. కొరింథీయుల మధ్య పని చేస్తున్న సెంటిమెంటను చూచిన దానిని పౌలు వివరిస్తున్నాడు. ఈ మాటలలో ప్రతిబింబించిన వైవిధ్యమైన పెనుగులాటలను వ్యాఖ్యానకర్తలు చూచియున్నారు. కాలాంతము ఇంతకుముందే వచ్చినదని కొందరు సహోదరులు

ఒప్పింపబడి యుండవచ్చును, కాబట్టి వారు ప్రస్తుతము ఆత్మసంబంధ మైన యుగములో జీవిస్తున్నామని అనుకొంటున్నారు. అలాగైతే, వారి దృక్పథము యొక్క ఫలితము పౌలు అధికారమునకు సవాలైనది. కొరింథులో ఉన్న అలాంటి వివాధములు పత్రికలో అపొస్తలుడు సంబోధించిన కొన్ని సమస్యలను వివరించుటకు సహాయపడవచ్చును.[6]

అపొస్తలుని ప్రకటనలు చాలా తీవ్రముగా కనిపిస్తున్నాయి. **మమ్మును విడిచిపెట్టి మీరు రాజులైతిరి**, అని అతడు చెప్పినాడు. అలాంటి ఆలోచనలు కలిగి యుండటము వారి అవివేకము. ఆత్మయొక్క వ్యక్తిగత బయలుపాటు ద్వారా సత్యమును, భక్తిని వారు కనుగొనినట్లయితే, వారికి సిలువ సందేశము ఇక ఎంతమాత్రమును అక్కరలేదు. 4:8, 9లోని పౌలు మందలింపు 1:4, 5కు గుర్తింపు కలిగిన భేదము, అక్కడతడు ఇలా చెప్పినాడు, "మీ విషయమై నా దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను ఆయనయందు మీరు ప్రతి విషయములోను, అనగా సమస్త ఉపదేశములోను సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైతిరి." ఇంతకుముందు, వారు దేవుని కృపపై ఆధారపడుట అతడు గుర్తించినాడు. ఈ విషయములో, కృపకు బదులు వారి స్వంత అవగాహన స్వాతంత్ర్య మును అతడు ఏవగించుకొనినాడు. కొనసాగించుటకు ముందు అపొస్తలుడు ఆగి ఇలా చెప్పినాడు, **మేమును మీతోకూడ రాజులమగునట్లు మీరు రాజులగుట నాకు సంతోషమే గదా.** క్రీస్తుతో ఏలే సమయము వస్తుందని పౌలు వారికి హామి యిచ్చాడు. ఆ దినము త్వరగా రావాలని అతడు కోరుకొనినాడు. ప్రభువుతో వారి పరిపాలన ప్రారంభమయినప్పుడు, పౌలు వారి మధ్యలో ఉంటాడు.

పరిహాసము కొన్నిసార్లు పౌలుకు తన పక్షమున వాదించు పద్ధతైయున్నది (ఉదాహరణకు, 2 కొరింథీ. 11:1; 12:16 చూడండి), అయితే 1 కొరింథీ. 4:8లో తన పక్షమున వాదించుటయనేది ఒక సమస్యగా కనిపించలేదు. పౌలు, సంఘము యొక్క ఆత్మీయ క్షేమాభివృద్ధి కొరకు అక్కర కలిగియున్నాడు, అది అతని అపొస్తలత్వపు అధికారమునకు దగ్గరగా పెనవేసికొనియున్న విషయము. అతని చదువరులు అతనిని అనుసరించునట్లు అతని ప్రవర్తన ఒక మాదిరిగా ఉన్నది; అయితే వారు తమ స్వంత క్రమమును ఏర్పాటు చేసికొని యున్నారు, క్రీస్తుద్వారా నిర్వచించబడిన దానికంటె లోకముచేత నిర్వచించబడిన శక్తి, జ్ఞానము వారికి అధిక ప్రాముఖ్యమైనది. పత్రిక దేనిగురించైనా ఉండనీ, సంఘము పెద్దపరిమాణములో పౌలుకన్న శ్రేష్ఠమైన ఆత్మీయ నడిపింపు కలిగియున్నామని వారిలో వారు ఆలోచించు కొనుచున్నారు. క్రీస్తుతో పూర్తి పరిణామములో ఏలుతున్నామని ఒప్పుకొనిన దానిని వారు ఇంతకుముందే గుర్తించినారు, ఆ విషయమును పరిశుద్ధాత్ముడు స్థిర పరచినాడని వారు చెప్పుకొనినారు. వారి గ్రహింపులో, లోక సంబంధమైన ఆలోచనలు వారిమీద దాడిచేయ కుండునట్లు ఆత్మయొక్క వాతావరణములో వారు జీవించుట వలన, మాదిరి జీవితపు సందిగ్ధతలోని ఇబ్బంది వారి వెన్నంటియున్నది. తన విమర్శకులు వారి స్వంత ఆత్మీయ వివేచనా శక్తిని గూర్చి ఉన్నత అంచనాను కలిగి యుండుటను పౌలు తిరస్కరించినాడు. పూర్తిగా గ్రహించిన రాజ్యము భవిష్యత్తులో ఉండుటవలన, వారి

ఉద్దేశములను అతడు నిర్ద్వందముగా ఖండించినాడు.

**వచనము 9.** అపొస్తలత్వమనగా మనుష్యులలో ప్రధానత్వము కొరకు పెదకులాడేది కాదని పౌలు వారికి వివరించినాడు. ఒకడు దేవుని ద్వారా పిలువబడినాడు అను ఉద్దేశములో అపొస్తలుడుగా ఉండుట అనగా అది ఒక ఘనత; అయితే, కచ్చితమైన మానవ పరిభాషలో అది ఏ ఆధిక్యతను లేక సుఖ జీవనమును ఇచ్చినది కాదు. పౌలు "ఇంతకుముందే తృప్తిచెందినవాడు కాడు" (4:8); అతడింకా ఐశ్వర్యవంతుడు కాలేదు, రాజుగా ఏలుటలేదు. వాస్తవానికి, కొరింథులో ఎవరు ఇంకా ఏలుటలేదు. గర్విష్టులైన కొందరు పౌలుకు విరుద్ధముగా తీర్పు తీర్చ కోరుకొనినారు, అది క్రైస్తవ ప్రయత్నమంతటిలోను అపార్థమని రుజువవుతుంది. ప్రధానత్వము కొరకు పోటీ పడువారు క్రీస్తునుండి ఆయన అపొస్తలులనుండి నేర్చుకొనవలసినది ఎంతో ఉన్నది. పౌలు మరియు అతనిని నాశనముచేయువారి మధ్య స్పర్థ చాలా పదునుగా ఉన్నది.

యోధులు యుద్ధముచేయు వ్యాయామ ప్రదర్శనశాలనుండి అలంకారమును ఉపయోగించుట ద్వారా అపొస్తలులు **మరణదండన విధింపబడినవారైనట్లు**; **లోకమునకు వేడుకగా ఉన్నట్టు** పౌలు పోల్చినాడు. వ్యాయామశాలలో వినోధ కార్యక్రమములకు అధికారులైనవారు మరణదండన విదింపబడినవారిని (ఖైదీలను) సమూహముల ఎదుట ప్రదర్శిస్తారు. మరణదండన విధింపబడినవారికి ఏ యోగ్యత ఉండదు. అపొస్తలుడు తనను ఈ ఖైదీలతో పోల్చుకొనినాడు. ఆయన వేడుకగా ఉన్నాడు, **మనిషికి దేవదూతకు** జరిగే బహిరంగ ప్రదర్శనలో, ఇది మధ్యహ్న వినోధములో ఒక భాగము. అయినప్పటికి, అతని మాటలు ఆత్మన్యూనత కలిగి పిర్యాదుచేసేవి కాదు; ప్రసిద్ధిచెందిన అన్యుల జ్ఞానులవలె అపొస్తలుల పాత్ర మంత్రముగ్ధుడను చేసే పని కాదని పౌలు కొరింథీయులకు తెలియజేసినాడు. అతనిని నాశనము చేయజూచువారు ఈ విషయమును గ్రహించుటలో తప్పిపోలేదు. పౌలు క్రీస్తు అపొస్తలుడైతే, వారికొరకు అలాంటి అవమానములను భరించి ఉంటాడు, ఒకవేళ వారి తీర్పులలో కొంచెము దయచూపించమని అడుగుట న్యాయ బద్ధముగా ఉంటుందేమో.

**వచనము 10.** పరిహాసము రెండంచుల ఖడ్గమువలె పనిచేయగలదు. మాటలు లేక ప్రవర్తన అతని హృదయములోనికి దూసుకెళ్ళినవి. తనకు ఆసరా ఇచ్చినవారిద్వారా అతడు నలుగగొట్టబడి అవమానపరచబడినాడు. 4:10లో మేము క్రీస్తు నిమిత్తము **వెఱ్ఱివారము** అనగా వాస్తవానికి, "నా ఉద్దేశములను ప్రశ్నించి, నా ప్రసంగములో తొట్రుపడుటను చూచి నవ్వినవారు దేవుని రాజ్యములో స్వార్థపరతలేని సేవచేసే జ్ఞానము లేనివారు." **క్రీస్తునందు వివేకులని** తమ్మును తాము తీర్పు తీర్చుకొనువారు చేసిన గాయములను అతడు ఇంతకుముందే అనుభవించినట్లు పౌలు స్వరము సాక్ష్యమిస్తుంది. తన వ్యతిరేకులను అద్దములో చూచుకొమ్మని బలవంతపెట్టకముందు, వారి మోసపూరిత ప్రవర్తనను చూపించుటకు అతడు పరిహాసమును వాడినాడు. స్వస్థత కలుగకముందు, వారి పాపము ఎంత మితిమీరినదో గుర్తించి ఒప్పుకొనుట పౌలును నాశనము చేయజూచువారికి అవసరమైయున్నది. అప్పుడు మాత్రమే వారు ఆయన అనుభవించిన వెఱ్ఱితనములో పాలిభాగస్తులు

కాగలరు.

పౌలుపై అపనిందలు వేయువారు, వారిని గుర్తించి, ఘనపరచి బిరుదులిచ్చి వారి వివేకము, బలమును లోకమునకు ప్రకటించుట కొరకు క్రీస్తును ప్రభువుగా ఒప్పుకొన్నట్టు కనిపిస్తుంది. "దానికి విరుద్ధముగా," పౌలిలా చెబుతున్నాడు, "అపొస్తలులమైన మేము, మమ్ముకను పెట్టివారుగాను, బలహీనులుగాను, ముఖ్యముకానివారుగాను, సమస్యలు సృష్టించేవారముగాను నిర్వచించుటకు లోకమును అనుమతిస్తాము. ఎన్ని అవమానములు వచ్చినా మేము 'క్రీస్తు కొరకు' శ్రమపడుటకు ఇష్టపడు చున్నాము. భవిష్యత్తుకు సంబంధించిన ఉద్దేశములేవి మమ్ముకను కదలించలేవు. స్త్రీ పురుషులు సత్యమును తెలిసికొని రక్షణ పొందునట్లు మేము క్రీస్తుకు సేవచేస్తాము. **మేము బలహీనులము . . . మేము ఘనత లేనివారము** అను లోకోక్తిని మేము ఆదరంతో స్వీకరిస్తాము."

**వచనము 11.** అపొస్తలత్వపు పనియొక్క అర్థముపై తెలివిగా ప్రతిబింబించుటకు పరిహాసము మార్గమును చూపిస్తుంది. తరచుగా అది సరైన వస్త్రములు, నివాసము లేకుండ, **ఆకలిదప్పికలు** కలిగియుండుట మరియు నిందింపబడుటగా అర్థమిస్తుంది. మాటలు ఆత్మపరీక్ష చేసికొనునవి. కనీసము తనకొరకు తన చదువరుల కొరకు అపొస్తలత్వముపై పౌలు ధ్యానము ఉన్నది. 2 కొరింథీ. 11:23-29లో అపొస్తలత్వపు ఉద్దేశము చాలా ముఖ్యమై ఉండగా మరియు బహుశ 2 కొరింథీ. 6:3-10లో ఇక్కడ కొంత తక్కువ స్పష్టమైనది. యెరూషలేము సౌఖ్యములు మరియు తనతోటి పరిసయ్యులతో చర్చించి నేర్చుకొనినవి తన గతములో ఎంతో దూరములో ఉంచబడినవి. అత్తాలియలోని ఉన్నత మైదానములపై గడిపిన వేడి దినములు, చలి రాత్రులను అతడు ఇటీవల నెమరువేసికొనినాడు. ఒకవేళ ఒక్కడే లేక ఒకరిద్దరు తోటివారితో, ఆ ప్రదేశమంతట ఆయన తిరిగినాడు, ఎఫెసుకు చేరుటకు ఒకవేళ రోజుకు ఇరవై మైళ్ళు తిరిగి ఉంటాడు (అపొ. 19:1). ఆహారము అరుదుగా దొరికేది మరియు ధనము తక్కువగా ఉండేది. అతను బహిరంగ ప్రదేశములలో విశ్రమించేవాడు దోపిడిదొంగలు వస్తారేమో అని మెలకువగా ఉండేవాడు. ఎఫెసులో అతనిని ఆహ్వానించువారే లేకపోయారు. ఏదైనా ఒక గుమ్మము దగ్గరో లేక ఎవరు వాడని ఒక రోడ్డు మూలనో అతని నివాసమయ్యేది. బట్టలు మార్చుకొనుట, స్నానము చేయుట అనేవి అతను ఆలోచించలేని భోగవస్తువులు. **ఈ ఘడియవరకు** అపొస్తలత్వపు శ్రమను అతడు అనుభవించినాడు. అది అతని ఘనతకు గుర్తు. చివరి మాట, **నివాసము లేకయుండుట** (ἀστατέω, *astateō*) ఈ మాట క్రొత్తనిబంధనలో ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది; దీని అర్థము, స్థిరత్వము లేకుండ తిరుగు చుండుట.

**వచనము 12.** అకుల కర్మాగారములో పౌలు మొదటి కూడికను కొరింథులో ఉన్న కొందరు జ్ఞాపకము చేసికొని ఉంటారు (అపొ. 18:2, 3). అతడు ఎలాంటి దయను ఎదురుచూడలేదు. **అతని** [వారి] **స్వహస్తములతో పనిచేయుట**, తమ్ముకను తాము పోషించుకొనుటకు అతడు మరియు ఇతర ఉపదేశకులు సంపాదించినారు. పని పట్ల అపొస్తలులకు ఉన్న వైఖరి, గ్రీకు - రోమా ప్రపంచములోని సంపూర్ణ జ్ఞానముగల తత్వవేత్తలు మరియు సంపన్నులైన భూస్వాములకు విరుద్ధమైన గుర్తుగా నిలిచినది.

వివేకముగల పౌలు సమకాలీకులు బహిరంగముగా ఏవగించు కొనబడునట్లు చేతులతో పనిచేసినారు.[7] అతని పక్షముగా, పనిచేయుటకు పౌలు ఎలాంటి సిగ్గు పడలేదు "మేము మీలో ఎవనికైనను భారముగా ఉండకూగదని రాత్రింబగళ్ళు కష్టముచేసి జీవనము చేయుచు . . ." (1 థెస్స. 2:9). అతనిని నిశ్శబ్ధముగా ఉంచుటకు ప్రయత్నించుట ద్వారా నశించిన లోకమునకు క్రీస్తును తెచ్చు అతని ప్రయత్నములకు అతని శత్రువులు స్పందించినారు. అపొస్తలుని **తిట్టి దూషించి**నప్పటికి, అతనిని ఎదిరించినవారిని దీవించుచు, తన పరిచర్యలో పట్టుదలతో ఉంటు అతడు దయతో ప్రవర్తించినాడు.

**వచనము 13.** అపొస్తలుడుగా ఉండుట ఏదైనా అవ్వవచ్చును గాని విలాసవంతమైన జీవితము మాత్రము కాదు. క్రీస్తుద్వారా పౌలు కివ్వబడిన ఈ పరిచర్య సాంఘీక అధికారమునో లేక ఘనతనో తీసికొని రాలేదు; దానికి బదులు, ఇతరులు నీచపరచినప్పుడు వారిని ప్రోత్సహించుచు మరొక చెంప త్రిప్పుట మరియు **లోకమునకు మురికిగాను అందరికి పెంటగాను** ఎంచబడుటయై యున్నది. ఆదిమ గ్రంథకర్తలు ఎంతోమంది మెప్పును, ఘనతను, అధికారమును వెదకినారు. లోకములో ఉన్నతముగా జన్మించుటను ఎదురుచూచి ఉంటే, వారిలో ఒకడైయుంటే, పౌలు కొరింథులో తన అనుచరులను పోషించువాడై యుండేవాడు. వారి దృష్టిలో, అపొల్లో వర్గముపై తన వర్గము గెలిచేటట్లు అతడు పోరాడుటకు సిద్ధపడి యుండెడివాడు. అలాంటి విషయములపై పౌలుకు ఆసక్తిలేదు. అతనిని దూషించువారిని వారి ఇష్టప్రకారము కొనసాగనిచ్చెడివాడు. అతని సమకాలీకులు మహిమగలవి, ఘనతగలవి అని అనుకొనిన విషయములను పౌలు పూర్తిగా తిరస్కరించెడివాడు. అతడు తనకొరకు మానవ మెప్పును కాక, ప్రభువుయొక్క మెప్పును వెదకినాడు. పౌలు అపొల్లోను గాని ప్రభువును కొనియాడిన ఇతరులను గాని సంతోషముగా గౌరవించెడివాడు. అలాగే, అపొల్లో వర్గమునుండి వచ్చిన ప్రశ్నకు అపొస్తలుని దయగల స్పందన ఆశ్చర్యపరచేది మరియు సిగ్గుపరచేది.

## విశ్వాసమునందు వారి "తండ్రి"గా పౌలు (4:14-21)

కొరింథులోని క్రైస్తవులందరు పౌలును మరియు అతని అపొస్తలత్వపు పరిచర్యను నాశనము చేసేవారు కారు. అపొస్తలుని పని, విశ్వాసులైన వారిని ప్రోత్సహించుట మరియు శరీరములో ఐక్యతకొరకు రాజీపడుటకు ఇష్టపడువారిని ఎదుర్కొనుటకు మధ్య ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. అతని పత్రికలో ఈ భాగమును అతడు, వారంతా కలసి సహించిన దానిని చదువరులకు గుర్తుచేయుటకు, వారిపట్ల అతనికున్న నిరంతర శ్రద్ధను తెలుపుటకు మరియు సంఘములో ప్రస్తుతము తప్పించుకొనలేని స్థితికి సంతృప్తికరమైన ముగింపునిచ్చు అతని తీర్మానమును వ్యక్తిగత మాటలతో సంక్షేపించినాడు.

**[14]మిమ్మును సిగ్గుపరచవలెనని కాదుగాని నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధిచెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను. క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేలమంది యున్నను తండ్రులు అనేకులు లేరు. [15-16]క్రీస్తు యేసు నందు**

**సువార్తద్వారా నేను మిమ్మును కంటిని గనుక మీరు నన్ను పోలి నడుచుకొ నువారై యుండవలెనని మిమ్మును బతిమా లుకొను చున్నాను. [17]ఇందు నిమిత్తము ప్రభువునందు నాకు ప్రియుడును నమ్మక మైన నా కుమారుడునగు తిమోతిని మీయొద్దకు పంపి యున్నాను. అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును. [18]నేను మీయొద్దకు రానని అనుకొని కొందరు ఉప్పొంగుచున్నారు. [19]ప్రభువు చిత్తమైతే త్వరలోనే మీయొద్దకు వచ్చి, ఉప్పొంగుచున్న వారి మాటలను కాదు వారి శక్తినే తెలిసికొందును. [20]దేవుని రాజ్యము మాటలతో కాదు శక్తితోనే యున్నది. [21]మీరేది కోరుచున్నారు? బెత్తముతో నేను మీయొద్దకు రావలెనా? ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను రావలెనా?**

**వచనము 14.** కొరింథీ సంఘమునకు పౌలు వ్రాసిన కొన్ని సంగతులు నిజముగా సిగ్గుమాలిన ప్రవర్తనను సూచిస్తున్నాయి. వారికి వారే తృప్తిచెందారని, ఐశ్వర్యవంతులైనారని, ఏలుతున్నారని ఊహించుకొంటు, క్రీస్తు అపొస్తలుడైన పౌలును మనస్సులోనుండి తీసివేయుట క్రీస్తు శిష్యులకు సిగ్గుమాలిన పనే అవుతుంది (4:8). పౌలు వెఱ్ఱివాడని వారేమో "బుద్ధిమంతులని" లేక తెలివిగలవారని లెక్కించుకొంటున్నారు (4:10). పరిహాసము, ఎగతాళి మరియు సిగ్గు అనునవి అపొస్తలుడు వాడుటకు సంకోసించని సాధనములు. ఇదే పత్రికలో తరువాత, అతడు తిరిగి, "మీకు సిగ్గు రావలెనని చెప్పుచున్నాను" (6:5) అన్నాడు (15:34 చూడండి).

పౌలు ఉద్దేశమేమిటి? అతని ఉద్దేశము (వారిని) **సిగ్గుపరచుట కాదు**, (వారికి) **బుద్ధిచెప్పుట**. పిల్లలతో తలిదండ్రులు స్థిరముగా ఉండు కారణమునుబట్టే నేను మీతో స్పష్టముగా మాటలాడుతున్నాను అని వారితో చెప్పినాడు. "మీలో కొందరి ప్రవర్తన అవమానకరముగా ఉన్నదని మీకు గుర్తుచేయుట నాకు సంతోషముగా లేదు, అయితే, సిగ్గుమాలిన శీలమును గుర్తించుట మారుమనస్సుకు మొదటి మెట్టైయున్నది అని అతడు ప్రాధమికముగా చెప్పినాడు. దేవునికి అగౌరవము మరియు ఆయన సంఘమునకు అవమానము కలిగించు అలవాట్లు, ఆలోచనలనుండి తిరుగునట్లు మీకు బుద్ధిచెప్పుట నా గురియై యున్నది. నావలె మిమ్మును ప్రేమిస్తున్నాను, నా ఉద్దేశము కేవలము మిమ్మునెప్పటికి సిగ్గుపరచటము కాదు."

**వచనములు 15, 16.** కొరింథీయులకు పౌలుతో సమానమైన ఉపదేశకుడు లేడు. ఇతరులు వారు పరిపక్వతచెందునట్లు, ఎదుగునట్లు సహాయపడి ఉండవచ్చును, అయితే, వారు ఎవరితోను పంచుకొననటు వంటి సంబంధమును పౌలుతో కలిగి యున్నారు. సంఘముపై కొంత ప్రభావము కలిగిన కొందరు వారి హృదయములలో క్రైస్తవులపట్ల ఆసక్తి కలిగిలేరు. ఆకరికి వారికి సత్యము చెప్పినవారు కూడ పౌలుతో పోల్చినప్పుడు, కేవలము సంరక్షకులు, గృహనిర్వాహకులు, లేక నడిపించువారు. ఈ సహోదరులు క్రీస్తునందు **అనేకమంది బాలశిక్షకులను** కలిగియుండ వచ్చును, అయితే వారు **అనేకమంది తండ్రులను కలిగిలేరు**. పౌలు విశ్వాసమునందు వారి తండ్రి. "బాలశిక్షకుడు" (παιδαγωγός, *paidagōgos*) గలతీ. 3:24, 25లో అపొస్తలుడు అదే

మాటను వాడినాడు, అక్కడతడు ధర్మశాస్త్రము ప్రజలను క్రీస్తునొద్దకు నడిపించుటకు "బాలశిక్షకుడు" లేక సంరక్షకుడని చెప్పినాడు. గలతీలో రెండు సంభవములలో తప్ప, ఈ మాట క్రొత్తనిబంధనలో ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది.

కొరింథీయులకు బోధించినవారందరు గౌరవప్రదముగా వినుటకు తగినవారే, అయితే పౌలు వారితో ప్రత్యేకమైన సంబంధము కలిగియున్నాడు. వారిని ఆత్మీయ జన్మకు తీసికొనివచ్చినాడు అతడే. అతడే వారిని ముందుగా క్రీస్తునకు పరిచయము చేసినవాడని వారి శ్రద్ధకొరకు అతడు చెప్పుకొనినాడు. తండ్రి పిల్లలకొరకు ఎలాంటి అక్కర కలిగిఉంటాడో, వారిపట్ల అతని అక్కర అలాంటిదే. అయినప్పటికి, అతని పాత్ర కఠోరమైన అధికారము కలదికాదు. "మీరు నాకు విధేయులై యుండవలెను. నేను అధికారిని, నేను చెప్పినదానిని నిరూపించవలసిన పనిలేదు" అని అతడు చెప్పలేదు. పైగా పౌలు వారి గౌరవమును వెదకినాడు. అతడు వారి ఆత్మీయ తండ్రి యగుటవలన, వారు కనీసము ప్రభువుచేత అతని కప్పగింపబడిన గృహనిర్వాహకత్వమును ఆలోచించ వలసి యున్నది.

తండ్రిగా పౌలు విన్నపము, క్రైస్తవులు మరియు వారి ఆత్మీయ నాయకుల మధ్య సంబంధము కేవలము విధేయతద్వారా కొలువబడదని వారి సంబంధమును గుర్తుచేయుటయై యున్నది. థెస్సలోనీకయులకు అపొస్తలుడు ఇలా వ్రాసినాడు, "మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు . . . మీకు బుద్ధిచెప్పువారిని మన్నన చేసి వారి పనినిబట్టి వారిని మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము" (1 థెస్స. 5:12, 13). ఈ మాటలు పెద్దలకు, సువార్తికులకు మరియు దేవుని రాజ్యమును నిర్మించుటకు వారి శక్తిని సమర్పించిన ఇతరులకు అన్వయించబడతాయి. సంఘములోని పెద్దలు దర్శక సమూహము (board of directors) కాదు; వారు మందను జాగ్రత్త కాయు కాపరులు మరియు ప్రేమతో శ్రమించువారు.

పౌలు కొరింథీయులకు వ్రాసినప్పుడు, క్రొత్తనిబంధన ఇంకా వ్రాయబడు క్రమములో ఉన్నది; కాబట్టి భక్తిగల ఉపదేశకుల మాదిరి నేటికన్న అప్పుడు ప్రాముఖ్యమైనది. అపొస్తలుడు సువార్తను బోధించటము మాత్రమే కాక సువార్త ప్రకారము జీవించి తన్నుతాను మాదిరిగా ఉంచుకొనినాడు (11:1; ఫిలిప్పీ. 3:17 చూడండి). ఏ వైఖరితో అతడు వారి మధ్య పనిచేసినాడో దానిని వారి మనస్సులో ఉంచుకొనవలెనని అతడు "ప్రియమైన" సహోదరులను కోరుకొనినాడు (4:14). అతడు వారిని ఎల్లప్పుడు తన పిల్లలవలె ప్రేమించుటవలన మరియు వారికొరకు క్రీస్తును మాదిరిగా చూపించుటవలన (కాబట్టి) నన్ను **పోలి నడుచుకొనుడి**, అని అతడు వారిని హెచ్చరించినాడు. Donald A. Carson పౌలు సవాలును ఇలా సంక్షేపించినాడు, "శిక్షణ పొందే వ్యక్తికి మాదిరిగా సేవచేయు స్వంత క్రమశిక్షణే క్రైస్తవ విశ్వాసములో ఇతరులను శిష్యులనుగా చేయు వ్యాపార సారాంశము."[8] అతని పత్రికలో, అతడు నీతిగల వ్యక్తని అపొస్తలుడు ఏకరీతిగా తెలియజేసినాడు (1 థెస్స. 2:1-12). అతడేమైయున్నాడో అలానే, అతడేమి చెప్పినాడో దానినే బోధించినాడు.

సువార్త సందేశము వినువారు వారి స్వంత జీవితములకొరకు వారికి సువార్త

బోధించు బోధకులు మాదిరిగా ఉండాలని ఎదురుచూచు అన్ని హక్కులు కలిగియున్నారు. "నేను చెప్పినట్లు చేయుము, నేను చేసినట్లు కాదు," అని దాని నాయకులు చెప్పినప్పుడు, సంఘము బాగుచేయలే నంతగా చెడిపోతుంది. "నన్నుపోలి నడుచుకొనుడి," అని కొంతస్థాయిలో ఏ పెద్దైనా లేక బోధకుడైనా చెప్పలేకపోతే, తన నాయకత్వ పాత్రనుండి దిగిపోవలెను. పౌలు ఈ సత్యమును గ్రహించినాడు మరియు బాధ్యతను అంగీకరించినాడు.

**వచనము 17.** ఆయన లేనప్పుడు ఆయన బోధలను జ్ఞాపకము చేసికొని సేవ చేయునట్లుగా, అపొస్తలుడు తిమోతిని కొరింథుకు పంపించినాడు. ఈ పత్రిక వందన సమర్పణ సమయములో తిమోతి పౌలు వద్దకు చేరనందున, బహుశా అతడు అపొస్తలుని అనుసరించి వచ్చు బృందములో ఉండి ఉండవచ్చును. పౌలు తిమోతిని ఎరస్తుతో కలిపి మాసిదోనియ మీదుగా కొరింథుకు పంపి ఉండవచ్చును (అపొ. 19:22); అయితే, కచ్చితమైన ప్రణాళిక లేని ప్రయాణమువలన, అపొస్తలుడు అతని రాక విషయములో నిశ్చయమైన సమయమును, లేక అతడు అక్కడికి చేరినాడో లేదో కూడ ఎరుగకుండెను. పౌలు ఇలా వ్రాసినాడు, **తిమోతిని మీయొద్దకు పంపియున్నాను**; అయితే తిమోతి తన మార్గములో ఉన్నాడో లేదో అతనికి తెలియదు. 1 కొరింథీ. 16:10లో మరొకసారి తిమోతిని ఉదహరించుటవలన ఇది స్పష్టమైయున్నది. కొరింథీయులు అతని పత్రిక పొందిన తరువాత కొంతకాలమునకు తిమోతి పట్టణమునకు చేరుకోగలడని అపొస్తలుడు ఎదురుచూచినాడు. కొరింథులో అతని పనిని వాయిదా వేయమని స్థానిక అత్యవసరతకొంత కోరినట్లు అతడు గ్రహించినాడు. తిమోతి ఎప్పుడు వచ్చినా, తన యౌవన సహవాసి ఫలవంతముగా ఉండుటకు అవసరమైన తర్ఫీతు ఇచ్చినాడను నిరీక్షణ అతనికున్నది. అన్ని సంఘములలో పౌలు ఏమి బోధించినాడో తిమోతికి తెలుసు. వారికవసరమైన ప్రేరేపితమైన అపొస్తలత్వపు నడిపింపును ఈ క్రైస్తవులందరికి అతడు అందించగలడు. పౌలు ఇలా చెప్పినాడు, **అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును.**

అపొస్తలుడు 2 కొరింథీ. పత్రిక వ్రాయు సమయమునకు తిమోతి పౌలును మరల కలిసికొనినాడు, అప్పుడతడు ఆ పత్రిక వందన సమర్పణలో అతని పేరును చేర్చినాడు. పట్టణములో ఇంతకుముందు చేసిన పనిలో పౌలు, సీలతో అతడుకూడ ఉండినందున కొరింథీయులకు సహాయపడుటలో తిమోతి సహజ ఎన్నికగా కనిపించినాడు (అపొ. 18:5; 2 కొరింథీ. 1:19). తిమోతి కొరింథుకు కచ్చితముగా వచ్చినాడా లేదా అని పౌలు పత్రికనుండి చదువరి నిర్ణయించలేడు; అతడు వచ్చి ఉంటే, అక్కడతని ప్రయత్నములు పూర్తిగా కాక స్పష్టముగా విజయవంతమై ఉండేవి. తనకు హక్కుఉన్నదని నొక్కిచెప్పుటలో తిమోతి పిరికివాడని పౌలు పత్రికలో అతని గురించి చేసిన ప్రకటనలు సూచిస్తున్నాయి (1 తిమోతి 4:12-14; 2 తిమోతి 1:6, 7 చూడుము). సంఘములోని సంక్షోభమును పరిష్కరించుటలో అతని స్వభావము అనుగుణముగా లేదు. 2 కొరింథీ. పత్రికలో తిమోతి కాక, తీతు సంఘమునుగూర్చిన పౌలు మాటను పట్టణమునకు తీసికొని వచ్చినాడు (2 కొరింథీ. 1:1, 2; 7:6, 7). సంఘము ఉన్న పరిస్థితులలో

అభివృద్ధిచేయుటలో తీతు సమర్థుడైనట్లు కనిపిస్తుంది; తిమోతి విజయమును గూర్చి చెప్పలేము.

**వచనము 18.** కొరింథీయులలో **కొందరుప్పొంగుచున్నారు** మరియు పౌలును మరల ఎప్పటికైనా శరీరములో చూస్తామను ఉద్దేశమును మనస్సులోనుండి తీసివేసినారు. అతడు వారినుండి ఏమైతే పొందవలెనో దానినంతటిని పొందినాడు కాబట్టి మరలా వెనుకకు రాడని - అతను కూడ బహుశా సంచారముచేయు వారి తత్వ వేత్తలలాంటి వాడై యుండవచ్చు నని అనుకొనినారు. అయితే, పౌలు తననుతాను స్పష్టపరచు కొనినాడు. అతని విశ్వాసమును పంచుకొనినవారితో అతని సంక్షేమము మరియు జీవము అంతర్గతముగా పెనవేసికొని ఉన్నవి. పౌలు, ప్రసిద్ధిచెందిన తత్వవేత్తలవలె కాక, క్రీస్తుకు సమర్పించుకొనిన శిష్యుల సమూహమును అతని వెనుక విడిచిపెట్టకపోయినట్లయితే, అతని పని లెక్కలోఉండదని ఆలోచించినాడు. వారికి సువార్తను ప్రకటించిన తరువాత, ప్రభువు మార్గదర్శకత్వము ప్రకారము జీవించు ప్రజలుగా ఉండుటకు వారికి బోధించవలెనని నిర్ణయించుకొనినాడు.

**వచనము 19.** తమ శరీరసంబంధమైన జ్ఞానమును గర్వముగా ప్రదర్శించినవారు పౌలు అక్కడ ఉండకపోవుటను అపార్థము చేసికొనినారు. **ప్రభువు చిత్తమైతే త్వరలోనే మీయొద్దకు వచ్చి** . . . , అపొస్తలుడు మరల వస్తానని వారికి నమ్మిక కలిగించినాడు. అయితే అతని ప్రయాణము ప్రభువు చిత్తమయితేనే సంభవిస్తుంది (అపొ. 18:21; యాకోబు 4:15 చూడండి). అపొస్తలుల కార్యములలో పేర్కొనని అతని కొద్దికాల ప్రయాణము సమయములో అతడు పట్టణమును దర్శించినట్లు కనిపిస్తుంది. "క్లోయె ఇంటివారి" స్వంత వ్యాపార నౌకలో బహుశా అతడు కొరింథుకు చేరువరకు ఒక దీవినుండి మరొక దీవికి తిరుగుతు రెండురోజుల ప్రయాణము చేసియుండవచ్చును (1:11). పౌలు నిరీక్షించినట్లుగా ప్రయాణము జరిగి ఉండదు. అతని స్నేహితులు అతని ప్రక్కన నిశ్శబ్దముగా నిలిచియుండగా అతని విరోధులు అతనిపై దయలేకుండ దాడిచేసినట్లు కనిపిస్తుంది (2 కొరింథీ. 12:21 చూడండి).

**ఉప్పొంగుచున్న వారి మాటలను కాదు వారి శక్తినే తెలిసికొందును** అని చెప్పినప్పుడు పౌలు ఉద్దేశమేమిటో తెలిసికొనుట కష్టము. ఈ "శక్తి" ఎలా ప్రదర్శింపబడవలెనని పౌలు ఎదురుచూచినాడో అది అనిశ్చయము. అతని మనస్సులో అద్భుతకార్యముల శక్తికి సంబంధించిన పోటి ఏమైనా ఉన్నదా (13:2 చూడండి)? ఆత్మద్వారా అతడు సంపాదించిన శక్తిలాంటి శక్తిని తన విరోధులు ప్రదర్శించగలరని అతడు కచ్చితముగా అనుకొని ఉండడు. కుప్రలో గారడివాడిని చేసినట్లు, తన విరోధులను గ్రుడ్డివారిని చేయాలని అనుకొనినాడా (అపొ. 13:11), లేక అతడు క్రీస్తు వాక్యముయొక్క శక్తిని గూర్చి మాటలాడుచున్నాడా? వారు తప్పులో ఉన్నారని నిరూపించుటద్వారా అతడు వారిని అణచగలడా? వారి శీలము వారి మాటలకు మధ్య ఉన్న పరస్పర విరుద్ధత వారి అశక్తతను ప్రదర్శిస్తుందని ఒకవేళ అతని ఉద్దేశమైయుండును.

**వచనము 20.** ఈ శక్తికి సంబంధించి పౌలు ఏమి చెప్పినప్పటికి, అది **దేవుని రాజ్యము**నకు సంబంధించి ఉన్నది. యేసు బోధలలో రాజ్యము ఎప్పుడు దూరముగా

లేదు: అది ఉపమానములయొక్క అంశమై యున్నది (మార్కు 4:26, 30) మరియు మారుమనస్సు పొందుటకు ప్రేరేపణైయున్నది (మత్తయి 3:2; మార్కు 4:17). అపొస్తలుల కార్యములు మరియు పత్రికలలో, ప్రవచింపబడిన దేవుని రాజ్యము వచ్చియున్నదనుట స్పష్టము (కొలొస్స. 1:13). అది యేసు కడతానని వాగ్దానము చేసిన సంఘము (మత్తయి 16:18). "దేవుని రాజ్యము" అను వాక్యము సువార్తలలో కనిపించినంత ప్రాముఖ్యముగా పత్రికలలో కనిపించదు, అయితే అది అతితరచుగా "సంఘము"తో పరస్పరము పోల్చి చూపుటలో కనిపిస్తుంది. దేవుని రాజ్యమునుగూర్చి బోధించుట తెలివిగల వాదములు లేక ఆకర్షణీయమైన మాటలకంటె ఎక్కువైనది.

ఈ వాక్యభాగములో కొనసాగుతున్న **శక్తిని** గూర్చిన ప్రశ్న. జీవితములను మార్చు శక్తిని క్రీస్తు కలిగియున్నాడు, అయితే పౌలు ఉద్దేశమదేనా? యేసుక్రీస్తు శక్తినో లేక పరిశుద్ధాత్మ శక్తినో తెలియజేయు టకు ఒకవేళ అతడు "దేవుని రాజ్యము"ను అలంకారముగా వాడి ఉండవచ్చును. ఈ శక్తి ఏమైనప్పటికి, పౌలు దానిని వినియోగించు కొంటున్నాడు.

**వచనము 21.** Leon Morris "పౌలు వస్తాడనునది ప్రశ్న కాదు గాని ఎలా వస్తాడనునది ప్రశ్న."[9] ఏ స్వభావముతో పౌలు కొరింథుకు తిరిగి వస్తాడో అది సంఘము క్రీస్తు బోధలకు అనుగుణ్యముగా ఉండుటపై ఆధారపడి ఉంటుంది. అపొస్తలుడు వారి యొద్దకు **ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను** వచ్చుటకు సిద్ధపడినాడు; అయితే అతడు బెత్తముతో రావలసి ఉంటే, తీవ్రమైన అధికారపూర్వక మందలింపుతో వచ్చుటకు సిద్ధపడి ఉన్నాడు. తన విరోధుల మాట పడిపోవునట్లుగా, అతని ఊహాశక్తి అతని బలవంతపెడుతున్నట్లు పౌలు చెబుతున్నట్లు కనిపిస్తుంది.

## అన్వయము

### గృహనిర్వాహకత్వము

అపొస్తలత్వము ఒక విధమైన గృహనిర్వాహకత్వము, క్రీస్తు ద్వారానే ఇవ్వబడిన వ్యక్తిగత అధికార స్థాయికి లేవనెత్తుట. యేసు మరణము తరువాత వెంటనే దశాబ్దములవరకు అపొస్తలుల ఉద్యోగము ప్రత్యేకమైనది, అయితే గృహనిర్వాహకత్వము ప్రతి క్రైస్తవుడు ఒప్పుకొని క్రీస్తుకు విధేయత చూపుటలో అంతర్గతమైనది. గృహనిర్వాహకత్వము ఉద్యోగము కాదు, అయితే పౌలు యొక్క లోకములో ప్రసిద్ధిచెందిన ప్రజల పనియైయున్నది. "గృహనిర్వాహకుడు" అను మాటకు తర్జుమా చేయబడిన గ్రీకు మాట (οἰκονόμος, *oikonomos*) క్రొత్తనిబంధనలో పదిసార్లు వచ్చినది. లూకా 12:42లో దాని సాధారణ అర్థము స్పష్టమైయున్నది, అక్కడ యేసు, "తగిన కాలమున ప్రతివానికి ఆహారము పెట్టుటకు, యజమానుడు తన యింటివారిమీద నియమించునట్టి నమ్మకమైన బుద్ధిగల గృహనిర్వాహ కుడెవడు?" అన్నాడు. లూకా 16:1-12లో అవిశ్వాసియైన గృహనిర్వాహ కుని గూర్చిన యేసు ఉపమానము వ్రాయబడియున్నది.

పెద్ద సంస్థానముల యజమానులు కొన్నిసార్లు వారి ఆస్తిపై అధికారులుగా గృహనిర్వాహకులను ఉంచుతారు. గృహనిర్వాహకులకు స్వంత ఆస్తి ఏమి ఉండదు. వారికి అప్పగింపబడిన దానిని జాగ్రత్తచేయుట వారి బాధ్యతయైయున్నది. పౌలు గృహనిర్వాహకత్వము ప్రత్యేక వర్గమునకు చెందినది, అయితే క్రొత్తనిబంధన, క్రైస్తవ బాధ్యతల సాధారణ దృశ్యమును సూచించుటకు "గృహనిర్వాహకుడు" అను మాటను వాడినది. ఉదాహరణకు, పెద్దలు, క్రీస్తుకు చెందిన సంఘము యొక్క ఆత్మీయ పర్యావేక్షణ అప్పగింపబడిన గృహనిర్వాహకులు (తీతు. 1:7). బోధించుట మరియు విశ్వాసులను పరలోక మార్గములో నడిపించుటకు బుద్ధిచెప్పుట వారి పని. తన రక్తముతో సంఘమును కొనిన క్రీస్తు మాత్రమే, దాని ప్రవర్తనను నిర్వచించు, దాని ఆరాధనను నిర్దేశించు మరియు దాని పనిని ప్రకటించు ఒకేఒక హక్కుదారుడు. ఆయన తిరిగి వచ్చువరకు, ఆయన నిర్దేశించినట్లుగా ఆయన సంఘమును నడిపించుటకు పెద్దలు బాధ్యత కలిగియున్నారు; ఆ విధముగా, వారు ఆయన గృహనిర్వాహకులు.

పెద్దలు వారి పాత్రలో వారికి వారే గృహనిర్వాహకులు కారు. అపొస్తలులు, పెద్దలవలె ప్రతి క్రైస్తవుని పని ఒకే విధముగా లేనందువలన, వరములు లేక సామర్ధ్యములు కలిగిన ప్రతివారు దేవుడు వారికి ఏమైతే ఇచ్చినాడో దానిని వినయోగించుటకు బాధ్యులైయున్నారు (1 పేతురు 4:10). గృహనిర్వాహకత్వమును అంగీకరించకుండ ఎవరు క్రీస్తునందు నిరీక్షణ కలిగి ఉండలేరు. ఒకరినొకరు ప్రేమించుట, ఆతిథ్యమిచ్చుట, దేవుని వాక్యమును మాటలాడుట మరియు సేవచేయుటలాంటి తలాంతులను గూర్చి పేతురు మాటలాడినాడు. సాధారణ చర్యలు యోగ్యమైనవి: ఆదివారమున ఆరాధించుటకు పొరుగువారిని ఆహ్వానించుట, రోగియైన స్నేహితునికి సహాయపడుట, అవసరతలో ఉన్న వారి కొరకు ఆహారము సిద్ధపరచుట మరియు ఇబ్బందిపడుతున్న క్రైస్తవులను ప్రోత్సాహించుట, ఇవన్ని సేవచేయు మార్గములు. దేవుడు తన ప్రజలను వివిధరకములైన సామర్ధ్యములతో నింపియున్నాడు. పౌలు ఇలా వ్రాసినాడు, "మరియు గృహనిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైన వాడై యుండుట అవశ్యము" (1 కొరింథీ. 4:2).

## బోధకులు మరియు బోధ

సేవచేయువారు, బోధించువారు మరియు నడిపించు సభ్యులతో క్రీస్తు సంఘము, అనిశ్చయమైన లేక ఇబ్బందికరమైన సంబంధము కలిగియున్నట్లు కనబడుతుంది. యేసు మరియు అపొస్తలుల ద్వారా బోధింపబడిన జీవితపు మాదిరిననుసరించి, సేవచేయుటకు, బోధించుటకు బాధ్యతగలవారిని ఎన్నుకొనవలెను; అయితే వారు వారి స్వంత బలహీనతల ద్వారా బాధింపబడు మట్టి దేహములో సేవిస్తారు. క్రైస్తవులు వారికి సేవచేసేవారి విషయములో అతి ఎక్కువ ఉద్దేశమో లేక అతి తక్కువ ఉద్దేశమో కలిగియుండవచ్చును. బోధించువాడు తన బోధను తన జీవితము కొరకు తీవ్రముగా తీసికొనవలెనని ఎదురుచూచు హక్కు వారు కలిగియున్నారు; అర్థము చేసికొను మరియు క్షమించు కృపను పొందుటలో వారు తప్పిపోయినప్పుడు, వారు ఎవరు

ప్రకటించలేని పరిపూర్ణస్థాయిని కోరతారు.

బోధకులను ఒకరితో ఒకరిని కొలుచుట, ప్రభువును సేవించుచుండగా, పరుగుపందెము లేక ఒక పనిలో ఉద్యోగ పదోన్నతికొరకు పోటీ పడునట్లు వారిని పోల్చటమో లేక విభేదించటమో క్రైస్తవులు మానుకొనవలెను. కొరింథులో అలాంటి పరిస్థితినే పౌలు, అపొల్లో ఎదుర్కొనినారు. సంఘము అతనికి మరియు అపొల్లోకు అప్పగించిన పోటీ స్థితిని అపొస్తలుడు సంబోధించినాడు. “మీరొకని పక్షమున ఒకరు ఉప్పొంగకుండునట్లు” అని అతడు వారిని అర్థించినాడు (4:6). ప్రతిఒక్కరు తమతమ పద్ధతిలో సేవచేస్తారు; తన ప్రసంగములో ఒకరు అధిక తీవ్రత కలిగి లేక సమానముగా యుండవచ్చును. ప్రతి సభ్యుడు తాను కలిగియున్న దానిని ఇవ్వజూపవలెను.

పందొమ్మిదవ శతాబ్దపు చివరి భాగములో, Thomas Hardy, *The Mayor of Casterbridge* వ్రాసినాడు. నవలలో అతడు ఒక దృశ్యమును చిత్రించినాడు, దానిలో ఆ పట్టణ పౌరులు ఆదివారము మధ్యహ్న హాస్యకార్యక్రమములో నిమగ్నమై యున్నారు. హార్డే ఇలా వ్రాసినాడు:

> సంభాషణ, వారము రోజులలో జరిగిన సంభాషణ కాదు, అయితే విషయములో, స్వరము పెంచుటలో మొత్తానికి అది చక్కగా ఉన్నది. సందేశమును నిశ్చయముగా చర్చించినారు, బాగ పరిశీలన చేసినారు, దానిని గుర్తించు సాధారణ పోకడ చెప్పుకొదగిన కృత్యము లేక నిర్వాహణ ద్వారా - సాధారణముకన్న ఎక్కువ ఉన్నదో తక్కువ ఉన్నదో బాగ తూచినారు, దానివలన విమర్శించేవారు విమర్శించటడే దానికి తప్ప, వారి స్వంత జీవితములకు ఏ సంబంధము లేదు.[10]

నేటి బోధకులు హార్డే ప్రదర్శించిన సంగతిని అనుభవించినారు. ఇటీవల సంవత్సరములలో, James Montgomery Boice బోధతో వచ్చిన అతని స్వంత భంగపాటును వివరించినాడు.

> ప్రజలిప్పుడు తమను వినోదపరచునట్లు సంఘముపైపు చూస్తున్నారు, అయితే బాగా వినోదపరచగల సంఘములు బాగా విజయవంతమవుతున్నాయి. దేవుని కనుగొనుటకో, లేక అతిశయించు టకో, లేక ఆరాధన అనగా నేమిటో అర్థము చేసికొనుటకో, లేక ఎలా ఆరాధించవలెనో నేర్చుకొనుటకో ప్రజలు సంఘమునకు వచ్చుటలేదు; మంచి అనుభూతి చెందుటకు వస్తున్నారు, మరొక విధముగా చెప్పవలె నంటె వినోదము కొరకు వస్తున్నారు . . .
>
> బోధకులు ఎక్కువ సేపు మాటలాడటమో లేక తీవ్రముగా ఉండటమో చేయలేకపోతున్నారు, మరియు వారు వేదాంత విషయపు మాటలను వాడలేరు. అవసరమైన విషయములద్వారా సందేశములు కొలువబడుతున్నవి. మనము వింతగా ఉండి వ్యక్తిగత కథలను చెబుతున్నాము.
>
> సంఘము, దేవుడెవరో తిరిగి కనుగొనవలసి యున్నది, ఆయనను తెలిసికొనుటకు రండి, మరియు ఆయనతో సహవసించండి. దానికి మార్గము ఎల్లప్పుడు బైబిలు వివరణ మరియు బోధ అడ్డదారులేవి లేవు.[11]

బోధ సంఘ జీవితములో అంతర్భాగమైయున్నది (2 తిమోతి 4:1, 2). ఒక

సందేశము ఉపన్యాసముకంటె ఎక్కువైనది; అది ఆరాధన మరియు స్తుతియై యున్నది. సందేశ సాధనముల ద్వారా సంఘ పరిచారకులు, బోధించుటకు మరియు భక్తిగల జీవితమును ప్రేరేపించుటకు వారి తలాంతులను వాడతారు. ఆ పనికొరకు వారి శ్రేష్ఠ జీవితమునిచ్చు బోధకుల కొరకు సంఘము ఎదురు చూడవలెను, మరియు సహోదరులు ప్రతిఒక్కరు ఆ పనికొరకు అతను తేగల సామర్థ్యములను అంగీకరించుట నేర్చుకొనవలెను. క్రైస్తవులు బోధకునికి విరోధముగా బోధకుని ఏర్పాటు చేసికొనినప్పుడు, మరియు పక్షపాతంతో తనకు నచ్చి వారిని ఎన్నుకొనుట వలన ఎవరు లబ్ధిపొందరు.

## అణకువకొరకు పిలుపు

అణకువ ప్రశాంతమైన స్థితి మరియు తప్పించుకొను సుగుణము. దీనికి వ్యతిరేకము, ఉప్పొంగుట, కొన్నిసార్లు ఆత్మస్తుతి. పౌలు వ్యతిరేకులు "ఉప్పొంగువారిలో" ఒకరిగా గుర్తింపబడుటకు ఇష్టపడలేదు. ఇతరులలో వారు అణకువనో లేక ఉప్పొంగుటనో తీర్పు తీరుస్తారని చాలామంది గ్రహిస్తారు; వారిలోని అలవాట్లను చూచుకొనుటలో వారు సాధారణముగా అంత నైపుణ్యము గలవారు కాదు. కొరింథులోని పౌలు విమర్శకుల గర్వము లేక ఉప్పొంగుట, క్రీస్తు అపొస్తలుల మాట విని వారినుండి నేర్చుకొనుటకు తిరస్కరించు ఫలితమైయున్నది. అరవై ఐదు సంవత్సరములనుండి ఒక స్త్రీనే వివాహమాడిన తన తాతకంటె ప్రేమ వివాహములను గూర్చి తనకే ఎక్కువ తెలుసనుకొనే ఈ యువకునికి వారు కొంతవరకు రక్తసంబంధీకులే. అణకువ అనేది మనకన్నముందు ఆ మార్గములో ప్రయాణించిన వారినుండి నేర్చుకొనుటకు ఇష్టపడుట.

ఒకని స్వంత నిర్వాహణ మరియు తీర్పుల యోగ్యతపై అమితమైన విలువలను ఉంచు మనస్స తత్వమే ఉప్పొంగుట. అది గంగవెఱ్ఱులెత్తిన ఆత్మ నిశ్చయము. "నీకేమి కావలెనో నాకు తెలుసు, అయితే నేను నాఇష్ట ప్రకారము చేస్తాను" అని దేవునితో సవాలు చేసి చెప్పిన ఫలితముగా మొదటి స్త్రీ, పురుషులకు కారణమైన అదే గర్వము పెరుగుటే ఉప్పొంగుట. దానికి విరుద్ధముగా అణకువ అనగా, తన్నుతాను ప్రశ్నించుకొనుటకు మరియు ఇతరులకు విలువిచ్చుటకు ఇష్టపడుట. ప్రభువుగా క్రీస్తును ఎన్నుకొనినవారు అణకువను ఒక నీతిగా ప్రకటిస్తారు. ఐదవ శతాబ్దములో, Augustine సత్యమునెలా పొందవలెనను దానిపై ఈ తీర్పును ఇవ్వజూచినాడు, "మొదటి పద్ధతి . . . అణకువ; రెండవ పద్ధతి అణకువ; మరియు మూడవ పద్ధతి అణకువ, మరియు నీవు ఎన్నిసార్లు అడిగితే అన్నిసార్లు నేను చెప్పేది ఇదే."[12]

తగ్గించుకొనుట అనగా ఒకడు తన నిజ స్థితిని నిర్ణయించుకొనుట, అది అంత తేలికగా చేయగలిగే పనికాదు. *David Copperfield* యొక్క ఊరియా హీప్ప్రదర్శించిన ఆత్మ అసమ్మతిలాంటి ఒప్పందము చేసికొను అవసరము ఒకనికి లేదు, "అతి అణకువగల వ్యక్తి వెళుతున్నాడు" అని అతడు తన్ను గూర్చి తాను అనుకొనినాడు.[13] నిజమైన అణకువ యేసు తన శిష్యుల పాదములను కడుగుట. అది ప్రభువు చేతులలో

చిన్నబిడ్డ ఉన్నట్లు. పౌలు, "మరణశిక్ష విధింపబడినవాడు," "లోకమునకు వేడుకగా ఉన్నాడు" (4:9). యిర్మీయా, తన ప్రవచన పిలుపులో అనిశ్చయతతో మరియు గందరగోళములో ఉన్నాడు, అయితే ప్రకటించవలెనను అతని తీర్మానము నిరుత్సాహపడనిది. యోబు, బాధ, ప్రశ్నలతో శ్రమ పడుతు న్నాడు, అయితే ఇంకా దేవునియందు నమ్మిక కలిగియున్నాడు. అణకువ అనగా సేవచేయుట, నమ్ముట, మరియు బాకా ఊదించ కొనకుండ ఇచ్చుట. కొరింథులోని పౌలు విమర్శకులు దేవునికి లోబడుటకంటె తమ ఐశ్వర్యమును ఎక్కువ అభిమానించినారు. ఆ భక్తిలేని మానసిక స్థితితో, వారు సంఘములో అక్రమమును, గందరగోళమును పెంచిపోషిస్తున్నారు.

---

సూచనలు

[1]ఈ మాట యొక్క శబ్ద వ్యుత్పత్తి శాస్త్రము ἔσχατος (*eschatos*) అని పిలువబడు గ్రీకు యుద్ధనౌకలో క్రిందిస్థాయిలో తెడ్లతో పడవ నడుపు వానియొద్దకు వెనుకకు వెళుతుంది; అయినప్పటికి, పౌలు తన పనిని క్రింది స్థాయిలో తెడ్లతో పడవ నడుపువానితో పోలుస్తున్నాడనుట అనుమానమే. (Karl H. Rengstorf, "ὑπηρέτης," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Friedrich, trans. and ed. Geoffrey W. Bromiley [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972], 8:533.) [2]Ben Witherington III, *Conflict and Community in Corinth: A Socio-Rhetorical Commentary on 1 and 2 Corinthians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 137. [3]ఈ పదం గ్రీకు పదం ἔσχατος (*eschatos*) నుండి వచ్చింది, దీని అర్థం "కడవరి," అంటే కడవరి కాలముల అధ్యయనం. [4]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 642. [5]Adapted from Fee, 171. [6]Anthony C. Thiselton, "Realized Eschatology at Corinth," *New Testament Studies* 24 (July 1978): 510–26లో స్థానం యొక్క ఉపయోగకర సారాంశం ఇవ్వబడింది. [7]వారు శారీరక శ్రమను శాపంగా మరియు బాధగా చూశారు; అది బానిసలకు మాత్రమేనని నమ్మేవారు. (Roger B. Hill, "Historical Context of the Work Ethic," 1999, accessed July 2, 2015, workethic.coe.uga.edu/historypdf.pdf.) [8]Donald A. Carson, *From Triumphalism to Maturity: An Exposition of 2 Corinthians 10—13* (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 2. [9]Leon Morris, *The First Epistle of Paul to the Corinthians*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 82. [10]Thomas Hardy, *The Mayor of Casterbridge*, new ed. (London: Sampson Low, Marston, Searle, & Rivington, 1887), 309.

[11]James Montgomery Boice, "Exposition Not Entertainment," *Leadership* 14 (Spring 1993): 27. [12]Augustine *Letters* 118.22. [13]Charles Dickens, *David Copperfield*, The Works of Charles Dickens, vol. 14 (New York: Charles Scribner's Sons, 1899), 280.